క్లుప్తంగా

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల మోడల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు పదోతరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు జతచేసి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

రేషన్ డీలర్ల పోస్టులకు..

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం, గట్టుసింగారం గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల డీలర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తహసీల్దార్ దశరథ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

మోత్కూరు : బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పనకబండ గ్రామంలో బూత్ స్థాయి మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని తిరుమలేష్, మాజీ సర్పంచ్ బత్తిని హన్మంతు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, నాయకులు మత్స్యగిరి, పైళ్ల రమేష్ , బక్కయ్య, యాదగిరి, పరశురాములు, లచ్చయ్య, బత్తిని సోమయ్య, కిష్టయ్య, సైదులు, గట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.30వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో జోరుక ఎల్లేష్, పైళ్ల వెంకట్‌రెడ్డి, దొంతి నర్సింహ, రమేష్, మల్లయ్య, గుండెబోయిన రమేష్, కోటేష్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

బీబీనగర్ : మండలంలోని చిన్నరావులపల్లి, పల్లెగూడెం, వెంకిర్యాల తదితర గ్రామాల్లో గల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కాంటాలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

పలకలు, పుస్తకాలు అందజేత

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామంలో సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ గణేష్ సహకారంతో బుధవారం ఇంటింటికీ పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ మమత, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు బుధవారం గ్రామసర్పంచ్ వస్పరి ధనలక్ష్మివిష్ణు శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిషరీస్ చైర్మన్‌గా రవీందర్ నియామకంపై హర్షం

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సొసైటీల సమాఖ్య లిమిటెడ్ (ఫిషరీస్ ఫెడరేషన్) చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, జర్నలిస్టు పిట్టల రవీందర్ ముదిరాజ్ నియమించడం పట్ల మోత్కూరు మత్స్య పారిశ్రామిక సొసైటీ ప్రధాన కార్యదర్శి, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మొలకల రమేష్, కసుకు రాజు, రాము, జనార్దన్, నవీన్, అనిల్, యాదగిరి, శ్రీను, వెంకన్న, మహేష్, రాములు, బాలయ్య, వీరేషం, నాగరాజు, కృష్ణ, యాకు, సతీష్ తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండె క్రాంతి, మహేందర్, కుండె క్రాంతి, ఆరె ప్రశాంత్, సురేష్, సత్తయ్య, సత్తిబాబు, శ్రీశైలం, రవి, లక్ష్మణ్, శ్రీను, బాబు పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్లలో వసతుల్లేవ్!

- తాగునీటి సదుపాయం లేక ఇబ్బందులు
- నిర్మించని డ్రెయినేజీలు, రోడ్లు
- ఉండలేక తాళాలేసుకుని వెళ్లిపోతున్న లబ్ధిదారులు
- 48ఇళ్లకు పదిమందే గృహ ప్రవేశాలు



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం



అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం కోసం తీసిన కాల్వ

ఆత్మకూరు(ఎం): డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లలో వసతులు లేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఎలాంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండానే ఇళ్లను పంపిణీ చేయడంతో గృహ ప్రవేశాలు చేయడానికి లబ్ధిదారులు వెనకడుగు వేస్తున్నారు. కొందరు తాళాలు వేసుకుని వెళ్లిపోతుండగా.. వెళ్లిపోతే ఇంటిని వేరేవాళ్లకు ఇస్తరేమోననే భయంతో మరికొందరు కష్టమైనా సరే అక్కడే ఉంటున్నారు. మండల కేంద్రంలో 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇందులో 48 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. గత నెల 12న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేశారు.

కనీస వసతులు కరువు

లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఇళ్లను కట్టడం పూర్తి చే శారు కానీ.. తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, రోడ్డు పనులను ఎక్కడికక్కడే వదిలేశారు. మంచినీటి వసతి కోసం మిషన్ భగీరథ పథకం కింద రక్షిత మంచినీటి ట్యాంక్‌ను నిర్మించినప్పటికీ ప్రస్తుతం నిరుపయోగంగానే ఉంది. తాత్కాలికంగా కాలనీలో ఒకే ఒక్క మంచినీటి నల్లాను ఏర్పాటు చేశారు. ఇంత వరకు మరో నల్లాను ఏర్పాటు చేయలేదు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కోసం తెచ్చిన పైపులు నిరుపయోగంగా ఉంటున్నాయి. డ్రెయినేజీ కోసం తీసిన కాల్వ పూడి పోతుంది. ఇళ్ల మధ్య ఇంటర్నల్ రోడ్లు కూడా వేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది.

పదిమంది మాత్రమే..

మండలంలోని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 48 మంది పంచగా ఆ కాలనీలో ప్రస్తుతం 10మంది మాత్రమే ఉంటున్నారు. కాలనీలో ఎటువంటి వసతులు లేక పోవడంతో గృహ ప్రవేశాలు చేయడానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. గ్రామానికి దూరంగా డబుల్ బెడ్ రూమ్‌లు ఉండడంతో రాత్రయితే ఇళ్లలో ఉండాలంటే భయ పడాల్సి వస్తుందని గృహ ప్రవేశాలు చేసిన వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాను. గృహ ప్రవేశాలు చేయని లబ్ధిదారులను వెంటనే గృహ ప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

– ఎం. జయమ్మ, తహసీల్దార్

ఇబ్బందులు పడుతున్నాం



48 ఇళ్ల ఒకే ఒక్క మంచినీటి నల్లా ఏర్పాటు చేశారు. తాగునీటిని చాలా దూరం వెళ్లి నుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది. సొంత ఇల్లు లేకపోవడంతో వెంటనే గృహ ప్రవేశాలు చేసినం. ఇక్కడ ఎటువంటి వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– వేముల భాగ్య

రాత్రయితే భయపడాల్సి వస్తోంది



పది కుటుంబాలే ఉండడంతో రాత్రయితే భయపడాల్సి వస్తోంది. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీల నిర్మాణం చేపట్టలేదు. వాటి కోసం తీసిన కాల్వలు పూడి పోతున్నాయి. లబ్ధిదారులందరూ గృహప్రవేశం చేసే విధంగా చూడాలని కోరుతున్నాం.

– ఎద్దు అలివేలు

వసతులు కల్పించాలి



ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో వసతులు కల్పించాలి. అన్ని వసతులు లేకపోవడంతో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేయడానికి ముందుకు వస్తలేరు. అధికారులు వెంటనే స్పందించి కనీస వసతులు కల్పించాలని కోరుతున్నాం.

– జిన్నాయికోడె నగేష్, సర్పంచ్

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



సర్నేనిగూడెంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, శానంపూడి సైదిరెడ్డి

రామన్నపేట : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నకిరేకల్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, శానంపూడి సైదిరెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని సర్నేనిగూడెం గ్రామంలో జరిగిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మారినప్పుడే ప్రజల్లో ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, ఐక్యతాభావం పెంపొందుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దేవాలయ అభివృద్ధికి రూ. 50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్ ధర్నె రాణి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఉపసర్పంచ్ మల్లెబోయిన శోభన్‌బాబు, ఉత్సవ నిర్వాహకులు గంగదేవి అంజయ్య, జంగయ్య, స్వామి, ఆడెపు లింగస్వామి, వెంకటేశం, మల్లెబోయిన రాజు, నీల తానీషా, కావలి, ముత్యాలు, ఈదయ్య, శంకరయ్య, కమ్మంపాటి శ్రీనివాస్, నర్ర నర్సింహ, బూలచ్చి నర్సింహ, నల్ల సైదులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



ధ్వంసమైన రోడ్డును చూపిస్తున్న నాయకులు

వలిగొండ : వలిగొండ నుంచి సుంకిశాల మీదుగా పులిగిల్లకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వలిగొండ–పులిగిల్ల రోడ్డుపై నిరసన చేపట్టారు .ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి , కంకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్ , వెంకన్న , బుర్ర నర్సింహ, రాపోలు శ్రీనివాస్ , లక్ష్మయ్య , వీర్లపెల్లి స్వామి , మైసొల్ల ప్రవీణ్ , చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు .

కొనసాగుతున్న దీక్ష

ఆలేరురూరల్ : పట్టణంలో రైల్వే అండర్‌పాస్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్ అన్నారు. పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం 48వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో తోట మల్లయ్య, కటకం నందం, పత్తి రాములు, అండర్‌పాస్ సాధన కమిటీ కన్వీనర్ బందెల సుభాష్, కటకం రాజు, మురళి, కిషన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



భువనగిరిటౌన్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



రామన్నపేట : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

భువనగిరిటౌన్ : కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అవంచిక క్రాంతి, నాయకులు భాషబోయిన రాజేష్, వైద్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే 13వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆ వార్డు కౌన్సిలర్ జనగాం కవితనర్సింహాచారి ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం నిర్వహించారు.

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం సర్పంచ్ మంత్రి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, సాయికుమార్, అరుణ, కవిత, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని బుధవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, ఏఎన్ఎం శ్యామల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : మండల పరిధిలోని మంధోళ్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సింగరాయచెర్వు గ్రామంలోని శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం కనులపండువగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. వేడుకల్లో ఏపీసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్గు చంద్రకళకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బోరెం ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నెట్టు యాదయ్య, ఆలయ ప్రతినిధులు సుర్కంటి ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నల్ల గోవర్ధన్‌రెడ్డి, సప్పిడి వెంకట్‌రెడ్డి, నల్లా నరేందర్‌రెడ్డి, సప్పిడి భూపాల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మునగాల వెంకట్‌రెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, చప్పిడి మల్లారెడ్డి, నర్సిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పాల్వాయి స్రవంతి

పెద్దకందుకూరులో బీరప్ప కల్యాణం..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని బీరప్ప ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల బృందం బీరప్ప కళ్యాణ కథలను వినిపించారు. ఈ కార్యక్రమంలో కవిడె మహేందర్, గవ్వల రామస్వామి, జోగు బసవయ్య, జోగు శ్రీను, రేగు బాల నర్సయ్య, రమేష్, రాములు ఆంజనేయులు, కొముర య్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 8వవార్డులో రూ.70లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలో వందశాతం సీసీ రోడ్లు, అండర్ డ్రెయినేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, తంతరపల్లి శ్రీనివాస్, తంతరపల్లి కిరణ్, బండి బాలకృష్ణ, బాలరాజు, నర్సిరెడ్డి, మల్లేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్

సీపీఆర్ విధానంపై అవగాహన ఉండాలి

ఆత్మకూరు(ఎం): సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) విధానంపై ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని మోత్కూరు పీహెచ్‌సీ వైద్యాధికారి హేమంత్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఆర్ విధానంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడొచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీడీఓ బండారు యాదగిరి, తహసీల్దార్ జయమ్మ పాల్గొన్నారు.

కొంపెల్లి నర్సయ్యకు నివాళి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంపెల్లి నర్సయ్య (92) బుధవారం మృతి చెందాడు. పార్టీ నాయకులు నర్సయ్య మృత దేహాన్ని సందర్శించి పూల మాలలు నివాళులర్పించారు. నర్సయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. మృతుని కుటుంబానికి రూ.6 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కాముల వీరయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంతటి వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, గణేష్, మహేష్, నర్సింహ, గోపాల్ పాల్గొన్నారు.

ముగిసిన ‘సీఎం కప్’ మండల స్థాయి పోటీలు



భువనగిరి : బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల



మోత్కూరు : విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ సావిత్రి

భువనగిరి : పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాండు, నాయకులు కవితారాఘవేందర్‌రెడ్డి, మల్లికార్జున్, ఎంపీటీసీలు వెంకటేష్, ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీపీ చీర శ్రీశైలం బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఆయా విభాగాల్లో గెలుపొందిన 42మంది క్రీడాకారులను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ కానుగు కవిత, ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : క్రీడాకారులు ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మండల ప్రత్యేక అధికారి కె.యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడా పోటీల విజేతలకు ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ రెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ అహ్మద్, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాంరెడ్డి, పీఈటీలు సీహెచ్.యాదయ్య, ధనలక్ష్మి, రామానుజమ్మ, జూనియర్ అసిస్టెంట్ రచ్చ ప్రభాకర్‌రెడ్డి, గాదె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తుర్కపల్లి: గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మండల ప్రత్యేక అధికారి జినకల శ్యామ్‌సుందర్ అన్నారు. బుధవారం మండలంలోని రాంపూర్ తండా వద్ద సీఎం కప్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గెలుపొందిన జట్లకు ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ మంజులమహేందర్,ఎంపీటీసీ ప్రతిభారాజేశ్ నాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎస్ఐ. రాఘవేందర్‌గౌడ్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవిమల్లేశం గౌడ్, తహసీల్దార్ ఎం. జయమ్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతుల అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి పోటీలు బుధవారం ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్‌లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాజిద్, సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, పీడీ భావన, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, తహసీల్దార్ జి.జ్యోతి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎస్ఐ యాకన్న, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ అబ్బాస్, పీఈటీలు అట్ల నర్సిరెడ్డి, అమర్, మహేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట : క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. క్రీడాపోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి ఎంపీఓ కేదారేశ్వర్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. వాలీబాల్, ఖో–ఖో, కబడ్డీ, రన్నింగ్, జంపిగ్ పోటీల్లో 14 బృందాలు పోటీపడ్డాయి. వాలీబాల్, ఖో–ఖో విభాగంలో పుట్టగూడెం జట్లు, కబడ్డీలో దూదివెంకటాపురం జట్టు గెలుపొందాయి. ఈ జట్లను జిల్లా స్థాయి పోటీలకు పంపుతున్నట్లు ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ రావు తెలిపారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీడీఓ శ్రీవాణి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ నూతి రమేశ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆరూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ వాకిటి అనంతరెడ్డి , జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి , ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, చండీదాస్, స్వామిరాజ్, మల్లేశం, మానస పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో విజేతలకు బుధవారం ఎంపీపీ గుత్త ఉమాదేవి మండలంలోని సర్వేల్ గ్రామంలో బహుమతులు అందజేశారు. విజేతలకు మెమొంటోతో పాటు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎస్ఐ రాఘవేంద్ర, ఎంపీఓ నర్సింహారావు, పీడీ, పీఈటీలు సరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేష్, మట్టయ్య, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులున్నారు.

ఉపాధి కూలీలకు రూ.600 వేతనం ఇవ్వాలి



మోటకొండూర్ : ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

మోటకొండూర్: ఉపాధిహామీ కూలీలకు రూ.600 వేతనం ఇవ్వాలని పీపుల్స్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ సురపంగ శివలింగం, కేఎంయూ మండల నాయకుడు గాదెగాని మాణిక్యం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆరేగూడెంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కూలీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, పుల్ల మల్లయ్య, అంజయ్య, గాజుల శ్రీనివాస్, నాగమణి పాల్గొన్నారు.

పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలి

మోత్కూరు : ఉపాధిహామీ పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ ప్రదేశాల్లో కూలీలు సేద తీరేందుకు నీడ సౌకర్యం, తాగు నీటి వసతులు కల్పించాలని కోరారు. ఆయన వెంట వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్: ఈ నెల 22న భువనగిరిలో నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళన ప్రచార పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో రెడ్ల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహ రెడ్డి, సుమన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, నివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

తుర్కపల్లి: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ దుర్గేశ్వరీ తెలిపారు. బుధవారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 20 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 30 కిలోల బస్తా ధర రూ.2407లు కాగా సబ్సిడీపై రూ. 842లకు రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. పచ్చిరొట్ట పైర్ల సాగుతో ఎరువుల వాడకం తగ్గించుకోవడంతో పాటు చీడ పీడల ఉధృతి తగ్గి నేల సారవంతమవుతుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు తీసుకొని పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ మస్కురి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మృతుడి భార్య చంద్రకళకు రూ.16వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట ఎండీ ఇమ్రాన్, వెంకటేష్, భాస్కర్, శోభన్‌బాబు, నరేష్, నవీన్, ఎల్లయ్య, రాజు, సతీష్, శ్రీను, వలి ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని సీతావానిగూడానికి చెందిన ఒంటెద్దు మహేశ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో స్థానిక కౌన్సిలర్ సామల మల్లారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం పైళ్ల ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, బాలరాజు, బాలకృష్ణ, బాలరాజు, నర్సిరెడ్డి ఉన్నారు.